ఇదేనా సమయపాలన అంటే..!?

- ఉదయం 9.30 కూడా తెరుచుకోని అంగన్‌వాడీ కేంద్రాలు
- కొరవడిన అధికారుల పర్యవేక్షణ
- రికార్డుల్లో పదుల సంఖ్యలో.. ఉండేది ఇద్దరు ముగ్గురే
- తెరవకుండానే తెరిచినట్లు గ్రూప్‌లో ఫొటోలు అప్‌లోడ్


ముగ్గురు పిల్లలతో శీలంవారిపాలెం అంగన్‌వాడీ కేంద్రం



తెరుచుకోని కలెక్టర్ కార్యాలయం వెనుక అంగన్‌వాడీ కేంద్రం, దేవినూతల అంగన్‌వాడీ కేంద్రం

బాపట్లటౌన్: నిరుపేదలైన బాలలకు.. గర్భిణులకు... బాలింతలకు పౌష్టికాహారాన్ని అందించాలనే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో అంగన్‌వాడీ వ్యవస్థను ప్రవేశపెట్టారు. 6 సంవత్సరాల లోపు పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించేందుకు అవసరమైన అన్ని రకాల సరుకులను ప్రభుత్వమే సరఫరా చేస్తుంది. చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యను అందించేందుకు అంగన్‌వాడీ కార్యకర్త, వారి ఆలనాపాలన చూసుకునేందుకు ఆయాను నియమించారు. 25 నుంచి 30 అంగన్‌వాడీ కేంద్రాలను ఒక సెక్టార్‌గా ఏర్పాటు చేసి వాటి పర్యవేక్షణకు ఒక సూపర్‌వైజర్‌ను, సూపర్‌వైజర్లు ప్రతి రోజు సెంటర్లను తనిఖీలు చేస్తున్నారా.. లేదా అని తెలుసుకోవడానికి ఒక సీడీపీవోను, సీడీపీవోలపై పర్యవేక్షణకు పీడీను ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నియమించారు. ఇంత పటిష్టమైన వ్యవస్థ ఉన్నప్పటికీ అంగన్‌వాడీ కేంద్రాలలో సమయపాలన మాత్రం అమలు కావడం లేదు.

తెరుచుకోని తలుపులు

ప్రస్తుతం వేసవికాలం కావడంతో అంగన్‌వాడీ కేంద్రాలకు కూడా ఒంటి పూట బడులను కేటాయించారు. ఉదయం 8 గంటలకు అంగన్‌వాడీ కేంద్రాలు తెరిచి మధ్యాహ్నం 12 వరకు నిర్వహించాలి. కానీ బాపట్ల పట్టణంలో ఉదయం 9.30 గంటల వరకు కూడా చాలా కేంద్రాల్లో తలుపులు తెరుచుకోవడం లేదు. కొన్ని చోట్ల 9.30కు తెరిచి 11 గంటలకే మూసివేస్తున్నారు. సాక్షాత్తు జిల్లా కలెక్టర్ కార్యాలయం వెనుక ఆంధ్రకేసరి నగర్‌లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రం బుధవారం ఉదయం 9.20 గంటలకు కూడా ఓపెన్ చేయలేదు. ఇటీవల చీరాల మండలం, దేవినూతల అంగన్‌వాడీ కేంద్రం 9.30 గంటల వరకు ఓపెన్ కాలేదు.

సరుకుల పంపిణీ ఇలా...

- పౌష్టికాహార లోపాన్ని నివారించేందుకు 7 నెలల నుంచి 3 సంవత్సరాలలోపు చిన్నారులకు నెలకు 25 గుడ్లు, 2.5 లీటర్ల పాలు, 2.5 కేజీల బాలామృతం అందజేయాలి.
- అదేవిధంగా 3–6 సంవత్సరాలలోపు పిల్లలకు ప్రతి రోజు ఆకుకూర పప్పు/ కూరగాయల పప్పు, సాంబారు, ఉడికించిన కోడిగుడ్డు, 100 మి.లీ. పాలు ఇవ్వాల్సి ఉంది.
- గర్భిణులకు, బాలింతలకు నెలకు రెండు విడతలుగా సమావేశం ఏర్పాటు చేసి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించి.. 3 కేజీల బియ్యం, 25 గుడ్లు, 500 గ్రా. నూనె, కేజీ కందిపప్పు, 250 గ్రా. చిక్కీ, కేజీ అటుకులు, రాగిపిండి 2 కేజీలు, ఖర్జూరాలు 250 గ్రా., 250 గ్రా. బెల్లం, 5 లీటర్ల పాలు చొప్పున అందజేయాలి.

వాస్తవంలో జరుగుతుంది ఇది...

- ప్రతి రోజు భోజనం చేసే సమయంలో పిల్లలతో కూడిన ఫొటో గ్రూప్‌లో అప్‌లోడ్ చేయాలి, కానీ ఎప్పుడో తీసిన పాత ఫొటోలను అప్‌లోడ్ చేస్తున్నారే కానీ, వాస్తవానికి సెంటర్‌లో ఉన్న పిల్లలు సింగిల్ డిజిట్ మాత్రమే. అలాగే ప్రతి నెలా ఒక్కో కేంద్రానికి కనీసం 15–30 మంది పిల్లలకు సరిపడా సరుకులు కొనుగోలు చేసినందుకు బిల్లులు కూడా కార్యకర్తల అకౌంట్‌లో జమ చేస్తున్నారు.
- గర్భిణులను మొదటిసారి రిజిస్ట్రేషన్ చేసే క్రమంలో వారు అందుబాటులో లేకపోయినప్పటికీ ఎఫ్ఆర్ఎస్‌లో అంగన్‌వాడీ కార్యకర్త, ఆయా, బంధువులదో ఎవరిదో ఒకరి ఫేస్‌ను ఫీడ్ చేసుకొని గర్భిణుల పేరుతో సరుకులు డ్రా చేసుకొని వాటిని బ్లాక్ మార్కెట్‌లో విక్రయించుకుంటున్నారు. దీనిపై ఉన్నతాధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ చేస్తే చాలా విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

చర్యలు తీసుకుంటాం



అంగన్‌వాడీ కార్యకర్తలు సమయపాలన పాటించడం లేదనే విషయం మా దృష్టికి రాలేదు. అక్రమాలకు పాల్పడే అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్లపై విచారణ జరిపి బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం.

– బి.రాధామాధవి, ఐసీడీఎస్ పీడీ

క్లుప్తంగా

నేడు పీవీపాలెం ఎంపీపీ ఎన్నిక

పిట్టలవానిపాలెం(కర్లపాలెం): ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు పిట్టలవానిపాలెం మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడి ఎన్నిక గురువారం నిర్వహిస్తామని ఎంపీడీవో ఐ.సత్యనారాయణరావు బుధవారం ప్రకటనలో తెలిపారు. పిట్టలవానిపాలెం మండలంలో మొత్తం 11 మంది ఎంపీటీసీలు ఉండగా చందోలు–1 ఎంపీటీసీ సభ్యుడు ఎస్‌కే బాజీ గతంలో ఎంపీపీగా పనిచేసి వ్యక్తిగత కారణాలతో పదవికి రాజీనామా చేయటంతో ఈ ఎన్నిక జరుగుతుందన్నారు. ప్రస్తుతం పిట్టువానిపాలెం ఎంపీటీసీ సభ్యుడు దెందుకూరి సీతారామరాజు ఇన్‌చార్జ్ ఎంపీపీగా భాద్యతలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ నెల 23న ఎంపీపీ ఎన్నికకు నోటిఫికేషన్ జారీ చేశామని గురువారం ఉదయం 11 గంటలకు ఎన్నిక నిర్వహిస్తామని ఎంపీడీవో తెలిపారు.

పది పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన ఎంపీడీవో



అమర్తలూరు(వేమూరు): పదో తరగతి పరీక్షలు సక్రమంగా నిర్వహించేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకుందని ఎంపీడీవో మారుతీ శేషాంబ తెలిపారు. అమర్తలూరు మండలంలోని కూచిపూడి మండల పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. వేసవి దృష్ట్యా పది పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు మంచి నీటి సౌకర్యం కల్పించాలని ఆమె సూచించారు. మెడికల్ క్యాంప్‌ను కూడా పరిశీలించారు. పరీక్షల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని ఆమె తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యా శాఖాధికారి కనపాల రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ



కర్లపాలెం: వాహనదారులు పరిమిత వేగంతో ప్రయాణించి సురక్షితంగా గమ్యస్థానాలను చేరుకోవాలని కర్లపాలెం ఎస్ఐ రవీంద్ర చెప్పారు. బుధవారం కర్లపాలెం దండుబాట సమీపంలో జాతీయ రహదారిపై ఎస్ఐ రవీంద్ర సిబ్బందితో కలసి వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ద్విచక్ర మోటారు వాహనాలపై ప్రయాణించే వారు హెల్మెట్ పెట్టుకోవాలని చెప్పారు. కారు నడిపేవారు సీటు బెల్టు ధరించాలన్నారు. వాహనాలకు సంబంధించిన లైసెన్సు, పొల్యూషన్, ఇన్సూరెన్స్ పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. లైసెన్సులు సక్రమంగా లేని వాహనాలకు అపరాధ రుసుము విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

కాలువల మరమ్మతులకు అంచనాలు తయారు చేయాలి

ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు



అమర్తలూరు(వేమూరు): రైతులకు ప్రతి ఎకరానికి సాగు నీరు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. అమర్తలూరు మండలంలోని కూచిపూడి లాకుల వద్ద ఇరిగేషన్ కార్యాలయంలో బుధవారం ఇరిగేషన్, డ్రైనేజ్, శాఖల అధికారులు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్‌లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఇరిగేషన్, డ్రైనేజి కాలువలు మరమ్మతులకు అధికారులు అంచనాలు తయారు చేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఖరీఫ్ పనులు ప్రారంభం కావడంతో రైతులకు తూతూ మంత్రంగా సాగు నీరు అందించడం జరిగిందన్నారు. అందువల్ల ముందుగా పనులు గుర్తించి వాటికి అంచనాలు వేయాలని ఆయన అధికారులకు తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తెనాలి జిల్లా వైద్యశాలలో ఆభరణాలు మాయం

తెనాలిరూరల్: తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో గర్భిణి ఆభరణాలు మాయమయ్యాయి. దీంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు. వివరాలిలా ఉన్నాయి. కొల్లిపర మండలం వల్లభాపురానికి చెందిన గర్భిణి కాన్పు కోసం తెనాలి జిల్లా వైద్యశాలలో మూడు రోజుల క్రితం చేరగా వైద్యులు కాన్పు చేశారు. గర్భిణి ఆభరణాలు ఆమె తల్లి వద్ద ఉన్నాయి. మంగళవారం రాత్రి తల్లి స్నానాల గదికి వెళ్లి ఆభరణాలను అక్కడే మర్చిపోయి వచ్చింది. కొద్ది సేపటికి గుర్తు వచ్చి వెళ్లి చూడగా ఆభరణాలు కనిపించలేదు. దీంతో పోలీసులను బుధవారం ఆశ్రయించారు. త్రీ టౌన్ పోలీసులు వైద్యశాల ఆవరణలోని తల్లిపిల్లల వైద్యశాలను పరిశీలించారు. సీసీ కెమెరాల ఫుటేజ్ పరిశీలించేందుకు టెక్నీషియన్ గురువారం వస్తాడని, పరిశీలించి చర్యలు తీసుకుంటామని సీఐ రమేష్‌బాబు తెలిపారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గిరిధర్



రేపల్లె రూరల్: బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గరికపాటి వెంకట గిరిధర్ ఎన్నికయ్యారు. స్థానిక బార్ అసోసియేషన్ హాలులో బుధవారం బార్ అసోసియేషన్ ఎన్నికలు, ఓట్ల లెక్కింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి గుజ్జర్లమూడి ప్రశాంత్‌కుమార్ మాట్లాడుతూ అసోసియేషన్ అధ్యక్షుడిగా గరికపాటి వెంకట గిరిధర్, కార్యదర్శిగా ఉప్పాల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడిగా వాకా వెంకట శివరామప్రసాద్, జాయింట్ సెక్రటరీగా జాన్‌హానోక్, సభ్యులుగా ధర్మతేజ, రామారావు, కుమార్‌బాబు, శివకుమారిలు ఎన్నికయ్యారన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు న్యాయవాదులు అభినందనలు తెలిపారు.

బీసీ రుణాల లబ్ధిదారులకు ఇంటర్వ్యూ రేపు

వేమూరు: బీసీ, ఈబీసీ రుణాల లబ్ధిదారులకు ఈ నెల 28వ తేదీన ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో బి.శివనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 28న ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.
ఇంటర్వ్యూలకు పెరవలి, చావలి, చదలవాడ గ్రామాలకు చెందిన బ్యాంక్ మేనేజర్లు హాజరు కావడం జరుగుతుందన్నారు. రుణాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఇంటర్వ్యూకు హాజరు కావలెనాని ఆయన కోరారు.

ఈ వాహనాలకు నంబరు ప్లేట్లు ఏవి..?


జనసేన స్టిక్కరుతో ఓ ద్విచక్రవాహనం



నంబరు ప్లేట్లు లేకుండా వాహనాలు నడుపుతున్న వాహన చోదకులు

వాహన రవాణా చట్టం నిబంధనలను పలువురు వాహన చోదకులు గాలికొదిలేస్తున్నారు. చట్టం తమకు చుట్టమంటూ యథేచ్ఛగా నిబంధనలకు నీళ్లు వదులుతున్నారు. పట్టణంలో పలువురు వాహన చోదకులు తమ ద్విచక్ర వాహనాలకు నంబర్ ప్లేట్లు లేకుండానే రహదారులపై స్వేచ్ఛగా తిరుగుతున్నారు. దీంతో వాహన రవాణా చట్టం అపహాస్యం పాలవుతుంది. ఇలా నంబర్ ప్లేట్లు లేకుండా తిరిగితే ఏవైనా ప్రమాదాలు జరిగినా, వాహనాలు చోరీకి గురైనా గుర్తించడం కష్టమవుతుంది.

– రేపల్లె రూరల్


టీడీపీ స్టిక్కరుతో ఓ ద్విచక్రవాహనం

మసీదులకు మిఠాయిలు పంపిణీ


మసీదులో మిఠాయిలను పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

రేపల్లె రూరల్: రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని వైఎస్సార్‌సీపీ రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఈవూరు గణేష్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ ముస్లిం మైనార్టీ సెల్ బాపట్ల జిల్లా అధ్యక్షురాలు నసీరున్నీసా–డాక్టర్ అతిక్ దంపతుల సౌజన్యంతో రేపల్లె పట్టణంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మసీదులకు మిఠాయిలు పంపిణీ చేశారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ కర్రేటి శేషగిరిరావు, వైఎస్సార్‌సీపీ బాపట్ల జిల్లా ఉపాధ్యక్షుడు చదలవాడ శ్రీనివాసరావు, జిల్లా అధికార ప్రతినిధి కర్రి వెంకట కృష్ణారెడ్డి, నాయకులు పట్టెం శ్రీనివాసరావు, చిమటా బాలాజీ, చిత్రాల ఓబేదు, కర్రా రత్నాకర్, నీలా నాంచారయ్య, అబ్దుల్ ఖుద్దూష్, లియాకత్ బాషా, గౌస్, కర్రా రత్నాక్, బాజీ, బాషా, ఫణి, శేషు, శివ, రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దేవస్థాన భూముల్లో యథేచ్ఛగా మట్టి అక్రమ తవ్వకాలు

- అక్రమార్జనే లక్ష్యంగా టీడీపీ నాయకులు మట్టి తరలింపు
- పట్టించుకోని అధికారులు


శిరిపూడిలో జేసీబీతో మట్టిని ట్రాక్టర్ ట్రక్కులో వేస్తున్న దృశ్యం

నగరం: నగరంలో టీడీపీ నాయకులు రెచ్చిపోతున్నారు. అక్రమార్జనే లక్ష్యంగా నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా అక్రమంగా మట్టిని తరలించి జేబులు నింపుకుంటున్నారు. చెరుకుపల్లిలోని చెన్నకేశవ స్వామి దేవస్థానంకు చెందిన భూములు మండలంలోని శిరిపూడి గ్రామంలో ఉన్నాయి. ఈ భూముల్లో టీడీపీ నేతలు అక్రమంగా మట్టి తవ్వకాలు జరుపుతున్నారు. అక్రమార్కులు తమ ఇష్టానుసారం మట్టిని తరలించుకుపోతున్నారు. పట్టపగలు దేవస్థానం భూముల్లో మట్టిని జేసీబీలతో తవ్వి ట్రాక్టర్లలో తరలిస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదంటే అధికారుల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. దేవదాయ శాఖకు చెందిన భూముల్లో టీడీపీ నాయకులు అక్రమ తవ్వకాలు చేస్తున్నా అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్న తీరుపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి దేవస్థాన భూముల్లో అక్రమ మట్టి తవ్వకాలు నిలిపివేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మా గృహాల మధ్య మద్యం దుకాణం వద్దు

పేటేరు 10వ వార్డు నివాసుల వినతి


ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ దివాకర్‌కు వినతి పత్రం అందిస్తున్న పేటేరు 10వ వార్డు నివాసులు

రేపల్లె రూరల్: మా నివాస గృహాల మధ్య మద్యం దుకాణం ఏర్పాటు చేయరాదంటూ పేటేరు 10వ వార్డు కొత్తపేట కాలనీ వాసులు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ దివాకర్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీలోని ఓ వ్యక్తికి చెందిన ఖాళీ స్థలంలో మద్యం షాపు ఏర్పాటుకు రేకుల షెడ్డు ఏర్పాటు చేశారన్నారు. విషయం తెలిసి ఆ స్థల యజమానిని అడగ్గా మద్యం షాపు ఏర్పాటుకు లీజుకు ఇచ్చినట్లు పేర్కొన్నాడన్నారు. నివాస గృహాల మధ్య మద్యం షాపు ఏర్పాటు చేస్తే తరచూ వివాదాలు చోటు చేసుకునే ప్రమాదం ఉందన్నారు. ఇళ్లలో ఉండే మహిళలు, స్కూలుకు వెళ్లే చిన్నారులకు ఆటంకం ఏర్పడుతుందని కాలనీ వాసులు వాపోతున్నారు. మద్యం షాపు ఏర్పాటు ప్రక్రియను ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో కాలనీవాసులు పి.నరసమ్మ, ఝాన్సీ, విజయలక్ష్మి తదితరులున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



బాపట్లటౌన్: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన పట్టణంలోని విలియంబూత్ జూనియర్ కళాశాల సమీపంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని కంకటపాలెం గ్రామానికి చెందిన రావిపూడి సురేష్ (68) వ్యక్తిగత పనుల నిమిత్తం ద్విచక్ర వాహనంపై బాపట్లకు వచ్చి తిరిగి వెళ్తుండగా ద్విచక్ర వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో సురేష్ అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు మృతదేహాన్ని స్వగ్రామమైన కంకటపాలెం తరలించారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం



కర్లపాలెం: విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధమైన ఘటన మండలంలోని దమ్మనవారిపాలెంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. వీఆర్వో పోతురాజు తెలిపిన వివరాల మేరకు దమ్మనవారిపాలెం గ్రామానికి చెందిన నల్లమోతు అర్జున్‌రావు పూరింట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు ఎగసి దగ్ధమైంది. గృహం పూర్తిగా దగ్ధమవటంతో గృహోపకరణాలతో పాటు దుస్తులు రూ.లక్ష నగదు దగ్ధమైనట్లు బాధితులు తెలిపారన్నారు. ఈ ప్రమాదంలో మొత్తం రూ.5 లక్షల మేర ఆస్తి నష్టం జరిగినట్లు వీఆర్వో తెలిపారు.

కృపానందం పోరాట పటిమను ఆదర్శంగా తీసుకోవాలి


కృపానందం సంస్మరణ సభలో ప్రసంగిస్తున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు రమాదేవి

కొల్లూరు : పేద వర్గాల కోసం పెత్తందారులకు ఎదురొడ్డి పోరాడిన మాజీ ఎంపీపీ, సీపీఎం నాయకుడు అమర్తలూరి కృపానందం పోరాటపటిమను ఆదర్శంగా తీసుకొని ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు డి.రమాదేవి అన్నారు. బుధవారం మండలంలోని అవులవారిపాలెం శివారు క్రీస్తులంకలో మాజీ ఎంపీపీ కృపానందం భౌతికకాయాన్ని ఆమె సందర్శించి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సంస్మరణ సభలో ఆమె మాట్లాడుతూ, మండల పరిషత్ వ్యవస్థ ఆరంభమైన అనంతరం తొలి ఎంపీపీగా ఎన్నికైన కృపానందం నిబద్ధతతో వ్యవహరించి పలువురి మన్ననలు అందుకున్నారని కొనియాడారు. భూ స్వాములు హత్యాయత్నాలు చేసినా, అక్రమ కేసులు పెట్టి జైలు పాలుచేసినా వెనుకంజ వేయకుండా పేద ప్రజల కోసం పోరాటాలు చేయడం ఆయన నిస్వార్థ సేవలకు నిదర్శనం అన్నారు. బుధవారం క్రీస్తులంకలో నిర్వహించిన ఆయన అంతిమయాత్రలో సీపీఎం నాయకులు వై.నేతాజి, గంగయ్య, టి.కృష్ణమోహన్, వేములపల్లి వెంకట్రామయ్య, సీహెచ్ మణిలాల్, ములక శివసాంబిరెడ్డి, బొనిగల అగస్టీన్, జి.సుధాకర్, జె.బాలరాజు, పంతగాని నాగమల్లేశ్వరరావు, టి.సురేష్, బి.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, కొల్లూరు టీడీపీ అధ్యక్షుడు మైనేని మురళీకృష్ణ కృపానందం భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

‘మానవత’చే వృద్ధాశ్రమాలకు వాటర్ ప్యూరిఫయర్లు


వాటర్ ప్యూరిఫయరును ప్రారంభించిన డాక్టర్ రామ్‌చంద్

తెనాలి: మానవతా స్వచ్ఛంద సేవాసంస్థ, తెనాలి ఆధ్వర్యంలో బుధవారం పట్టణ చెంచుపేటలోని శబరి వృద్ధాలయం, ఏల్చూరి అమ్మ చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమానికి వేర్వేరుగా రెండు 10 లీటర్ల వాటర్ ప్యూరిఫయర్లను బహూకరించారు. సంస్థ తెనాలి చైర్మన్ డాక్టర్ కొలసాని రామ్‌చంద్ వీటిని ప్రారంభించి, వృద్ధులకు స్వచ్ఛమైన మంచినీటిని అందించారు. సమాజంలో మానవతావాదాన్ని, మానవతా దృక్కోణాన్ని పెంపుదల చేయాలన్నదే మానవత లక్ష్యంగా చెప్పారు. రకరకాల విభాగాల్లో సేవకు ఎక్కడైతే అవకాశం ఉన్నదో? అక్కడ తాము చేయూతనిస్తున్నట్టు తెలిపారు. ఆ క్రమంలో పట్టణానికి చెందిన స్వాతంత్ర్య యోధులు కొల్లా కనకవల్లీ తాయారమ్మ, కాశీవిశ్వనాథం దంపతులు 1932లో ప్రారంభించిన శబరి వృద్ధాలయంలోనూ సేవలకు అవకాశం అదృష్టమన్నారు. సంస్థ ఎగ్జిక్యూటివ్ అధ్యక్షుడు ఓంకార్ ప్రసాద్ మాట్లాడుతూ తెనాలి శాఖ వృద్ధుల సేవలో తీసుకుంటున్న చొరవను రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రారెడ్డి ప్రశంసించారని, ఆ వివరాలను రాష్ట్రంలోని అన్ని శాఖలకు పంపుతామని చెప్పటం సంతోషంగా ఉందన్నారు. తొలుత అక్కడి కనకవల్లీ తాయారమ్మ, కాశీవిశ్వనాథం విగ్రహాలకు పూలమాలలు వేశారు. శబరి వృద్ధాలయం నిర్వాహకుడు కొల్లా ధర్మకుమార్ మానవత బాధ్యులను సత్కరించారు. ఆయా కార్యక్రమాల్లో కార్యదర్శి పి.వెంకట్, ఉపాధ్యక్షుడు పి.వాసు, సంయుక్త కార్యదర్శి డీవీ సోమయ్యశాస్త్రి, కమిటీ సభ్యులు కె.నాగేశ్వరరావు, ఎం.అర్జునరావు, సీహెచ్ సాంబశివరావు, పి.మల్లికార్జునరావు, ఎం.శ్రీనివాసరావు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

తెనాలి పండితుడికి ‘ఆగమ ద్యుమణి’ బిరుదు ప్రదానం


శ్రీమాన్ దీవి లక్ష్మీ నరసింహాచార్యులుకు సత్కారం

తెనాలి: పట్టణ రామలింగేశ్వరపేటకు చెందిన ప్రముఖ ఆగమశాస్త్ర పండితుడు, ఆధ్యాత్మిక ప్రచారకర్త, తెలుగు, సంస్కృతం, ఇంగ్లిష్, హిందీ, కన్నడ భాషల పండితుడు శ్రీమాన్ దీవి లక్ష్మీ నరసింహాచార్యులుకు తిరుపతిలోని రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠం ‘ఆగమ ద్యుమణి’ బిరుదును ప్రదానం చేసింది. తిరుపతిలో మంగళవారం రాత్రి జరిగిన వార్షికోత్సవ సభలో ఆయనకు బిరుదును ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. ప్రొఫెసర్ డాక్టర్ శ్రీమాన్ వేదాంతం విష్ణుభట్టాచార్యులు, ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్ ఎల్.ఎస్. రాఘవేంద్ర, విద్యాపీఠం డీన్ ప్రొఫెసర్ రజనీకాంత్ శుక్ల, రిజిస్ట్రార్ కేవీ నారాయణరావు, వైస్‌చాన్సలర్ గొల్లపల్లి శ్రీరామకృష్ణమూర్తి, ప్రొఫెసర్ సి.రంగనాధన్, ప్రొఫెసర్ ఎస్.దక్షిణామూర్తి, కో–ఆర్డినేటర్ డాక్టర్ సీహెచ్ నాగరాజు, అడిషనల్ కో–ఆర్డినేటర్ ఉదయన్ హెగ్డే తదితరులు ఆచార్యులను సత్కరించిన వారిలో ఉన్నారు. లక్ష్మీనరసింహాచార్యులు పాండిత్య గరిమను, ఆయన సమాజానికి అందిస్తున్న ఆధ్యాత్మిక సేవను వక్తలు ప్రశంసించారు. శ్రీవైఖానస సేవా సంఘం, శ్రీవిఖనస శ్రీనివాసట్రస్ట్, యువ వైఖానస అసోసియేట్స్, తెనాలి రాష్ట్ర అర్చక సేవా సంఘం, రాష్ట్ర అర్చక సమాఖ్య, వైదిక్ బ్రాహ్మణ సేవా సమాఖ్య, వేమూరు మండల ఆర్యవైశ్య సంఘం, కొలకలూరు శ్రీ చెన్నకేశవ రాజ్యలక్ష్మి ఆలయ అభివృద్ధి ట్రస్ట్, తెనాలి బ్రాహ్మణ పరిషత్, కేఎల్ఎన్ సంస్కృత కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం, బ్రాహ్మణ సేవా సమితి ప్రతినిధులు బంధుమిత్రులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

29న మున్సిపల్ సమావేశం

తెనాలిఅర్బన్: తెనాలి మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశాన్ని ఈనెల 29న నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న బుధవారం తెలిపారు. శనివారం ఉదయం 11.00 గంటలకు మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో జరిగే సమావేశానికి మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అధ్యక్షతన వహిస్తారని చెప్పారు. సమావేశంలో కౌన్సిలర్‌లు, కో–ఆప్షన్ సభ్యులు, ఎక్స్ ఆఫీషియో సభ్యులు పాల్గొనాలని కోరారు.

గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం


మాట్లాడుతున్న మండల వ్యవసాయాధికారి లోకేశ్వరి

అమర్తలూరు(వేమూరు): మినుము, పెసర కొనుగోలు కేంద్రాలు మార్క్‌ఫెడ్ ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని మండల వ్యవసాయాధికారి లోకేశ్వరి తెలిపారు. అమర్తలూరు మండలంలోని తురిమిళ్ల, ఇంటూరు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో మినుము, పెసర పంటల నూర్పిడి 80 శాతం వరకు పూర్తి చేశారన్నారు. కొనుగోలు కేంద్రాలు ద్వారా పెసలు, మినుము కొనుగోలు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. మినుము, పెసర సాగు చేసిన రైతులు తమ పంటలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
90102 23706 (వేమూరు, రేపల్లె)
90109 62225 (పొన్నూరు, బాపట్ల)
Office mail : sakshigntadvt@gmail.com

క్లుప్తంగా

నేడు పీవీపాలెం ఎంపీపీ ఎన్నిక

పిట్టలవానిపాలెం(కర్లపాలెం): ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు పిట్టలవానిపాలెం మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడి ఎన్నిక గురువారం నిర్వహిస్తామని ఎంపీడీవో ఐ.సత్యనారాయణరావు బుధవారం ప్రకటనలో తెలిపారు. పిట్టలవానిపాలెం మండలంలో మొత్తం 11 మంది ఎంపీటీసీలు ఉండగా చందోలు-1 ఎంపీటీసీ సభ్యుడు ఎస్కే బాజీ గతంలో ఎంపీపీగా పనిచేసి వ్యక్తిగత కారణాలతో పదవికి రాజీనామా చేయటంతో ఈ ఎన్నిక జరుగుతుందన్నారు. ప్రస్తుతం పిట్టవానిపాలెం ఎంపీటీసీ సభ్యుడు దెందుకూరి సీతారామరాజు ఇన్‌చార్జ్ ఎంపీపీగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ నెల 23న ఎంపీపీ ఎన్నికకు నోటిఫికేషన్ జారీ చేశామని గురువారం ఉదయం 11 గంటలకు ఎన్నిక నిర్వహిస్తామని ఎంపీడీవో తెలిపారు.

పది పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన ఎంపీడీవో



అమర్తలూరు(వేమూరు): పదో తరగతి పరీక్షలు సక్రమంగా నిర్వహించేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకుందని ఎంపీడీవో మారుతీ శేషాంబ తెలిపారు. అమర్తలూరు మండలంలోని కూచిపూడి మండల పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. వేసవి దృష్ట్యా పది పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు మంచి నీటి సౌకర్యం కల్పించాలని ఆమె సూచించారు. మెడికల్ క్యాంప్‌ను కూడా పరిశీలించారు. పరీక్షల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని ఆమె తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యా శాఖాధికారి కనపాల రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ



కర్లపాలెం: వాహనదారులు పరిమిత వేగంతో ప్రయాణించి సురక్షితంగా గమ్యస్థానాలను చేరుకోవాలని కర్లపాలెం ఎస్ఐ రవీంద్ర చెప్పారు. బుధవారం కర్లపాలెం దండుబాట సమీపంలో జాతీయ రహదారిపై ఎస్ఐ రవీంద్ర సిబ్బందితో కలసి వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ద్విచక్ర మోటారు వాహనాలపై ప్రయాణించే వారు హెల్మెట్ పెట్టుకోవాలని చెప్పారు. కారు నడిపేవారు సీటు బెల్టు ధరించాలన్నారు. వాహనాలకు సంబంధించిన లైసెన్సు, పొల్యూషన్, ఇన్సూరెన్స్ పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. లైసెన్సులు సక్రమంగా లేని వాహనాలకు అపరాధ రుసుము విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

కాలువల మరమ్మతులకు అంచనాలు తయారు చేయాలి

ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు



అమర్తలూరు(వేమూరు): రైతులకు ప్రతి ఎకరానికి సాగు నీరు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. అమర్తలూరు మండలంలోని కూచిపూడి లాకుల వద్ద ఇరిగేషన్ కార్యాలయంలో బుధవారం ఇరిగేషన్, డ్రైనేజ్, శాఖల అధికారులు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్‌లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఇరిగేషన్, డ్రైనేజి కాలువలు మరమ్మతులకు అధికారులు అంచనాలు తయారు చేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఖరీఫ్ పనులు ప్రారంభం కావడంతో రైతులకు తూతూ మంత్రంగా సాగు నీరు అందించడం జరిగిందన్నారు. అందువల్ల ముందుగా పనులు గుర్తించి వాటికి అంచనాలు వేయాలని ఆయన అధికారులకు తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తెనాలి జిల్లా వైద్యశాలలో ఆభరణాలు మాయం

తెనాలిరూరల్: తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో గర్భిణి ఆభరణాలు మాయమయ్యాయి. దీంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు. వివరాలిలా ఉన్నాయి. కొల్లిపర మండలం వల్లభాపురానికి చెందిన గర్భిణి కాన్పు కోసం తెనాలి జిల్లా వైద్యశాలలో మూడు రోజుల క్రితం చేరగా వైద్యులు కాన్పు చేశారు. గర్భిణి ఆభరణాలు ఆమె తల్లి వద్ద ఉన్నాయి. మంగళవారం రాత్రి తల్లి స్నానాల గదికి వెళ్లి ఆభరణాలను అక్కడే మర్చిపోయి వచ్చింది. కొద్ది సేపటికి గుర్తు వచ్చి వెళ్లి చూడగా ఆభరణాలు కనిపించలేదు. దీంతో పోలీసులను బుధవారం ఆశ్రయించారు. త్రీ టౌన్ పోలీసులు వైద్యశాల ఆవరణలోని తల్లిపిల్లల వైద్యశాలను పరిశీలించారు. సీసీ కెమెరాల ఫుటేజ్ పరిశీలించేందుకు టెక్నీషియన్ గురువారం వస్తాడని, పరిశీలించి చర్యలు తీసుకుంటామని సీఐ రమేష్‌బాబు తెలిపారు.

ఇదేనా సమయపాలన అంటే..!?

- ఉదయం 9.30 కూడా తెరుచుకోని అంగన్‌వాడీ కేంద్రాలు
- కొరవడిన అధికారుల పర్యవేక్షణ
- రికార్డుల్లో పదుల సంఖ్యలో.. ఉండేది ఇద్దరు ముగ్గురే
- తెరవకుండానే తెరిచినట్లు గ్రూప్‌లో ఫొటోలు అప్‌లోడ్



ముగ్గురు పిల్లలతో శీలంవారిపాలెం అంగన్‌వాడీ కేంద్రం





తెరుచుకోని కలెక్టర్ కార్యాలయం వెనుక అంగన్‌వాడీ కేంద్రం, దేవినూతల అంగన్‌వాడీ కేంద్రం

బాపట్లటౌన్: నిరుపేదలైన బాలలకు.. గర్భిణులకు... బాలింతలకు పౌష్టికాహారాన్ని అందించాలనే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో అంగన్‌వాడీ వ్యవస్థను ప్రవేశపెట్టారు. 6 సంవత్సరాల లోపు పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించేందుకు అవసరమైన అన్ని రకాల సరుకులను ప్రభుత్వమే సరఫరా చేస్తుంది. చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యను అందించేందుకు అంగన్‌వాడీ కార్యకర్త, వారి ఆలనాపాలన చూసుకునేందుకు ఆయాను నియమించారు. 25 నుంచి 30 అంగన్‌వాడీ కేంద్రాలను ఒక సెక్టార్‌గా ఏర్పాటు చేసి వాటి పర్యవేక్షణకు ఒక సూపర్‌వైజర్‌ను, సూపర్‌వైజర్లు ప్రతి రోజు సెంటర్లను తనిఖీలు చేస్తున్నారా.. లేదా అని తెలుసుకోవడానికి ఒక సీడీపీవోను, సీడీపీవోలపై పర్యవేక్షణకు పీడీను ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నియమించారు. ఇంత పటిష్టమైన వ్యవస్థ ఉన్నప్పటికీ అంగన్‌వాడీ కేంద్రాలలో సమయపాలన మాత్రం అమలు కావడం లేదు.

తెరుచుకోని తలుపులు

ప్రస్తుతం వేసవికాలం కావడంతో అంగన్‌వాడీ కేంద్రాలకు కూడా ఒంటి పూట బడులను కేటాయించారు. ఉదయం 8 గంటలకు అంగన్‌వాడీ కేంద్రాలు తెరిచి మధ్యాహ్నం 12 వరకు నిర్వహించాలి. కానీ బాపట్ల పట్టణంలో ఉదయం 9.30 గంటల వరకు కూడా చాలా కేంద్రాల్లో తలుపులు తెరుచుకోవడం లేదు. కొన్ని చోట్ల 9.30కు తెరిచి 11 గంటలకే మూసివేస్తున్నారు. సాక్షాత్తు జిల్లా కలెక్టర్ కార్యాలయం వెనుక ఆంధ్రకేసరి నగర్‌లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రం బుధవారం ఉదయం 9.20 గంటలకు కూడా ఓపెన్ చేయలేదు. ఇటీవల చీరాల మండలం, దేవినూతల అంగన్‌వాడీ కేంద్రం 9.30 గంటల వరకు ఓపెన్ కాలేదు.

సరుకుల పంపిణీ ఇలా...

- పౌష్టికాహార లోపాన్ని నివారించేందుకు 7 నెలల నుంచి 3 సంవత్సరాలలోపు చిన్నారులకు నెలకు 25 గుడ్లు, 2.5 లీటర్ల పాలు, 2.5 కేజీల బాలామృతం అందజేయాలి.
- అదేవిధంగా 3-6 సంవత్సరాలలోపు పిల్లలకు ప్రతి రోజు ఆకుకూర పప్పు/ కూరగాయల పప్పు, సాంబారు, ఉడికించిన కోడిగుడ్డు, 100 మి.లీ. పాలు ఇవ్వాల్సి ఉంది.
- గర్భిణులకు, బాలింతలకు నెలకు రెండు విడతలుగా సమావేశం ఏర్పాటు చేసి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించి.. 3 కేజీల బియ్యం, 25 గుడ్లు, 500 గ్రా. నూనె, కేజీ కందిపప్పు, 250 గ్రా. చిక్కీ, కేజీ అటుకులు, రాగిపిండి 2 కేజీలు, ఖర్జూరాలు 250 గ్రా., 250 గ్రా. బెల్లం, 5 లీటర్ల పాలు చొప్పున అందజేయాలి.

వాస్తవంలో జరుగుతుంది ఇది...

- ప్రతి రోజు భోజనం చేసే సమయంలో పిల్లలతో కూడిన ఫొటో గ్రూప్‌లో అప్‌లోడ్ చేయాలి, కానీ ఎప్పుడో తీసిన పాత ఫొటోలను అప్‌లోడ్ చేస్తున్నారే కానీ, వాస్తవానికి సెంటర్‌లో ఉన్న పిల్లలు సింగిల్ డిజిట్ మాత్రమే. అలాగే ప్రతి నెలా ఒక్కో కేంద్రానికి కనీసం 15-30 మంది పిల్లలకు సరిపడా సరుకులు కొనుగోలు చేసినందుకు బిల్లులు కూడా కార్యకర్తల అకౌంట్‌లో జమ చేస్తున్నారు.
- గర్భిణులను మొదటిసారి రిజిస్ట్రేషన్ చేసే క్రమంలో వారు అందుబాటులో లేకపోయినప్పటికీ ఎఫ్ఆర్ఎస్‌లో అంగన్‌వాడీ కార్యకర్త, ఆయా, బంధువులదో ఎవరిదో ఒకరి ఫేస్‌ను ఫీడ్ చేసుకొని గర్భిణుల పేరుతో సరుకులు డ్రా చేసుకొని వాటిని బ్లాక్ మార్కెట్‌లో విక్రయించుకుంటున్నారు. దీనిపై ఉన్నతాధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ చేస్తే చాలా విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

చర్యలు తీసుకుంటాం



అంగన్‌వాడీ కార్యకర్తలు సమయపాలన పాటించడం లేదనే విషయం మా దృష్టికి రాలేదు. అక్రమాలకు పాల్పడే అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్లపై విచారణ జరిపి బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం.

– బి.రాధామాధవి, ఐసీడీఎస్ పీడీ

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గిరిధర్



రేపల్లె రూరల్: బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గరికపాటి వెంకట గిరిధర్ ఎన్నికయ్యారు. స్థానిక బార్ అసోసియేషన్ హాలులో బుధవారం బార్ అసోసియేషన్ ఎన్నికలు, ఓట్ల లెక్కింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి గుజ్జర్లమూడి ప్రశాంత్‌కుమార్ మాట్లాడుతూ అసోసియేషన్ అధ్యక్షుడిగా గరికపాటి వెంకట గిరిధర్, కార్యదర్శిగా ఉప్పాల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడిగా వాకా వెంకట శివరామప్రసాద్, జాయింట్ సెక్రటరీగా జాన్‌హానోక్, సభ్యులుగా ధర్మతేజ, రామారావు, కుమార్‌బాబు, శివకుమారిలు ఎన్నికయ్యారన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు న్యాయవాదులు అభినందనలు తెలిపారు.

బీసీ రుణాల లబ్ధిదారులకు ఇంటర్వ్యూ రేపు

వేమూరు: బీసీ, ఈబీసీ రుణాల లబ్ధిదారులకు ఈ నెల 28వ తేదీన ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో బి.శివనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 28న ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఇంటర్వ్యూలకు పెరవలి, చావలి, చదలవాడ గ్రామాలకు చెందిన బ్యాంక్ మేనేజర్లు హాజరు కావడం జరుగుతుందన్నారు. రుణాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఇంటర్వ్యూకు హాజరు కావలెనాని ఆయన కోరారు.

ఈ వాహనాలకు నంబరు ప్లేట్లు ఏవి..?



జనసేన స్టిక్కరుతో ఓ ద్విచక్రవాహనం





నంబరు ప్లేట్లు లేకుండా వాహనాలు నడుపుతున్న వాహన చోదకులు

వాహన రవాణా చట్టం నిబంధనలను పలువురు వాహన చోదకులు గాలికొదిలేస్తున్నారు. చట్టం తమకు చుట్టమంటూ యథేచ్ఛగా నిబంధనలకు నీళ్లు వదులుతున్నారు. పట్టణంలో పలువురు వాహన చోదకులు తమ ద్విచక్ర వాహనాలకు నంబర్ ప్లేట్లు లేకుండానే రహదారులపై స్వేచ్ఛగా తిరుగుతున్నారు. దీంతో వాహన రవాణా చట్టం అపహాస్యం పాలవుతుంది. ఇలా నంబర్ ప్లేట్లు లేకుండా తిరిగితే ఏవైనా ప్రమాదాలు జరిగినా, వాహనాలు చోరీకి గురైనా గుర్తించడం కష్టమవుతుంది.

– రేపల్లె రూరల్



టీడీపీ స్టిక్కరుతో ఓ ద్విచక్రవాహనం

మసీదులకు మిఠాయిలు పంపిణీ



మసీదులో మిఠాయిలను పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

రేపల్లె రూరల్: రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని వైఎస్సార్‌సీపీ రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఈవూరు గణేష్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ ముస్లిం మైనార్టీ సెల్ బాపట్ల జిల్లా అధ్యక్షురాలు నసీరున్నీసా-డాక్టర్ అతిక్ దంపతుల సౌజన్యంతో రేపల్లె పట్టణంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మసీదులకు మిఠాయిలు పంపిణీ చేశారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ కర్రేటి శేష గిరిరావు, వైఎస్సార్‌సీపీ బాపట్ల జిల్లా ఉపాధ్యక్షుడు చదలవాడ శ్రీనివాసరావు, జిల్లా అధికార ప్రతినిధి కర్రి వెంకట కృష్ణారెడ్డి, నాయకులు పట్టెం శ్రీనివాసరావు, చిమటా బాలాజీ, చిత్రాల ఓబేదు, కర్రా రత్నాకర్, నీలా నాంచారయ్య, అబ్దుల్ ఖుద్దూష్, లియాకత్ బాషా, గౌస్, కర్రా రత్నాక్, బాజీ, బాషా, ఫణి, శేషు, శివ, రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దేవస్థాన భూముల్లో యథేచ్ఛగా మట్టి అక్రమ తవ్వకాలు

- అక్రమార్జనే లక్ష్యంగా టీడీపీ నాయకులు మట్టి తరలింపు
- పట్టించుకోని అధికారులు



శిరిపూడిలో జేసీబీతో మట్టిని ట్రాక్టర్ ట్రక్కులో వేస్తున్న దృశ్యం

నగరం: నగరంలో టీడీపీ నాయకులు రెచ్చిపోతున్నారు. అక్రమార్జనే లక్ష్యంగా నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా అక్రమంగా మట్టిని తరలించి జేబులు నింపుకుంటున్నారు. చెరుకుపల్లిలోని చెన్నకేశవ స్వామి దేవస్థానంకు చెందిన భూములు మండలంలోని శిరిపూడి గ్రామంలో ఉన్నాయి. ఈ భూముల్లో టీడీపీ నేతలు అక్రమంగా మట్టి తవ్వకాలు జరుపుతున్నారు. అక్రమార్కులు తమ ఇష్టానుసారం మట్టిని తరలించుకుపోతున్నారు. పట్టపగలు దేవస్థానం భూముల్లో మట్టిని జేసీబీలతో తవ్వి ట్రాక్టర్లలో తరలిస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదంటే అధికారుల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. దేవదాయ శాఖకు చెందిన భూముల్లో టీడీపీ నాయకులు అక్రమ తవ్వకాలు చేస్తున్నా అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్న తీరుపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి దేవస్థాన భూముల్లో అక్రమ మట్టి తవ్వకాలు నిలిపివేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మా గృహాల మధ్య మద్యం దుకాణం వద్దు

పేటేరు 10వ వార్డు నివాసుల వినతి



ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ దివాకర్‌కు వినతి పత్రం అందిస్తున్న పేటేరు 10వ వార్డు నివాసులు

రేపల్లె రూరల్: మా నివాస గృహాల మధ్య మద్యం దుకాణం ఏర్పాటు చేయరాదంటూ పేటేరు 10వ వార్డు కొత్తపేట కాలనీ వాసులు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ దివాకర్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీలోని ఓ వ్యక్తికి చెందిన ఖాళీ స్థలంలో మద్యం షాపు ఏర్పాటుకు రేకుల షెడ్డు ఏర్పాటు చేశారన్నారు. విషయం తెలిసి ఆ స్థల యజమానిని అడగ్గా మద్యం షాపు ఏర్పాటుకు లీజుకు ఇచ్చినట్లు పేర్కొన్నాడన్నారు. నివాస గృహాల మధ్య మద్యం షాపు ఏర్పాటు చేస్తే తరచూ వివాదాలు చోటు చేసుకునే ప్రమాదం ఉందన్నారు. ఇళ్లలో ఉండే మహిళలు, స్కూలుకు వెళ్లే చిన్నారులకు ఆటంకం ఏర్పడుతుందని కాలనీ వాసులు వాపోతున్నారు. మద్యం షాపు ఏర్పాటు ప్రక్రియను ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో కాలనీవాసులు పి.నరసమ్మ, ఝాన్సీ, విజయలక్ష్మి తదితరులున్నారు.

కృపానందం పోరాట పటిమను ఆదర్శంగా తీసుకోవాలి



కృపానందం సంస్మరణ సభలో ప్రసంగిస్తున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు రమాదేవి

కొల్లూరు : పేద వర్గాల కోసం పెత్తందారులకు ఎదురొడ్డి పోరాడిన మాజీ ఎంపీపీ, సీపీఎం నాయకుడు అమర్తలూరి కృపానందం పోరాటపటిమను ఆదర్శంగా తీసుకొని ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు డి.రమాదేవి అన్నారు. బుధవారం మండలంలోని ఆవులవారిపాలెం శివారు క్రీస్తులంకలో మాజీ ఎంపీపీ కృపానందం భౌతికకాయాన్ని ఆమె సందర్శించి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సంస్మరణ సభలో ఆమె మాట్లాడుతూ, మండల పరిషత్ వ్యవస్థ ఆరంభమైన అనంతరం తొలి ఎంపీపీగా ఎన్నికైన కృపానందం నిబద్ధతతో వ్యవహరించి పలువురి మన్ననలు అందుకున్నారని కొనియాడారు. భూ స్వాములు హత్యాయత్నాలు చేసినా, అక్రమ కేసులు పెట్టి జైలు పాలుచేసినా వెనుకంజ వేయకుండా పేద ప్రజల కోసం పోరాటాలు చేయడం ఆయన నిస్వార్థ సేవలకు నిదర్శనం అన్నారు. బుధవారం క్రీస్తులంకలో నిర్వహించిన ఆయన అంతిమయాత్రలో సీపీఎం నాయకులు వై.నేతాజీ, గంగయ్య, టి.కృష్ణమోహన్, వేములపల్లి వెంకట్రామయ్య, సీహెచ్ మణిలాల్, ములక శివసాంబిరెడ్డి, బొనిగల అగస్టీన్, జి.సుధాకర్, జె.బాలరాజు, పంతగాని నాగమల్లేశ్వరరావు, టి.సురేష్, బి.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, కొల్లూరు టీడీపీ అధ్యక్షుడు మైనేని మురళీకృష్ణ కృపానందం భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



బాపట్లటౌన్: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన పట్టణంలోని విలియంబూత్ జూనియర్ కళాశాల సమీపంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని కంకటపాలెం గ్రామానికి చెందిన రావిపూడి సురేష్ (68) వ్యక్తిగత పనుల నిమిత్తం ద్విచక్ర వాహనంపై బాపట్లకు వచ్చి తిరిగి వెళ్తుండగా ద్విచక్ర వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో సురేష్ అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు మృతదేహాన్ని స్వగ్రామమైన కంకటపాలెం తరలించారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం



కర్లపాలెం: విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధమైన ఘటన మండలంలోని దమ్మనవారిపాలెంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. వీఆర్వో పోతురాజు తెలిపిన వివరాల మేరకు దమ్మనవారిపాలెం గ్రామానికి చెందిన నల్లమోతు అర్జున్‌రావు పూరింట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు ఎగసి దగ్ధమైంది. గృహం పూర్తిగా దగ్ధమవటంతో గృహోపకరణాలతో పాటు దుస్తులు రూ.లక్ష నగదు దగ్ధమైనట్లు బాధితులు తెలిపారన్నారు. ఈ ప్రమాదంలో మొత్తం రూ.5 లక్షల మేర ఆస్తి నష్టం జరిగినట్లు వీఆర్వో తెలిపారు.

‘మానవత’చే వృద్ధాశ్రమాలకు వాటర్ ప్యూరిఫయర్లు



వాటర్ ప్యూరిఫయరును ప్రారంభించిన డాక్టర్ రామ్‌చంద్

తెనాలి: మానవతా స్వచ్ఛంద సేవాసంస్థ, తెనాలి ఆధ్వర్యంలో బుధవారం పట్టణ చెంచుపేటలోని శబరి వృద్ధాలయం, ఏల్చూరి అమ్మ చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమానికి వేర్వేరుగా రెండు 10 లీటర్ల వాటర్ ప్యూరిఫయర్లను బహూకరించారు. సంస్థ తెనాలి చైర్మన్ డాక్టర్ కొలసాని రామ్‌చంద్ వీటిని ప్రారంభించి, వృద్ధులకు స్వచ్ఛమైన మంచినీటిని అందించారు. సమాజంలో మానవతావాదాన్ని, మానవతా దృక్కోణాన్ని పెంపుదల చేయాలన్నదే మానవత లక్ష్యంగా చెప్పారు. రకరకాల విభాగాల్లో సేవకు ఎక్కడైతే అవకాశం ఉన్నదో? అక్కడ తాము చేయూతనిస్తున్నట్టు తెలిపారు. ఆ క్రమంలో పట్టణానికి చెందిన స్వాతంత్ర్య యోధులు కొల్లా కనకవల్లీ తాయారమ్మ, కాశీవిశ్వనాథం దంపతులు 1932లో ప్రారంభించిన శబరి వృద్ధాలయంలోనూ సేవలకు అవకాశం అదృష్టమన్నారు. సంస్థ ఎగ్జిక్యూటివ్ అధ్యక్షుడు ఓంకార్ ప్రసాద్ మాట్లాడుతూ తెనాలి శాఖ వృద్ధుల సేవలో తీసుకుంటున్న చొరవను రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రారెడ్డి ప్రశంసించారని, ఆ వివరాలను రాష్ట్రంలోని అన్ని శాఖలకు పంపుతామని చెప్పటం సంతోషంగా ఉందన్నారు. తొలుత అక్కడి కనకవల్లీ తాయారమ్మ, కాశీవిశ్వనాథం విగ్రహాలకు పూలమాలలు వేశారు. శబరి వృద్ధాలయం నిర్వాహకుడు కొల్లా ధర్మకుమార్ మానవత బాధ్యులను సత్కరించారు. ఆయా కార్యక్రమాల్లో కార్యదర్శి పి.వెంకట్, ఉపాధ్యక్షుడు పి.వాసు, సంయుక్త కార్యదర్శి డీవీ సోమయ్యశాస్త్రి, కమిటీ సభ్యులు కె.నాగేశ్వరరావు, ఎం.అర్జునరావు, సీహెచ్ సాంబశివరావు, పి.మల్లికార్జునరావు, ఎం.శ్రీనివాసరావు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

29న మున్సిపల్ సమావేశం

తెనాలిఅర్బన్: తెనాలి మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశాన్ని ఈనెల 29న నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న బుధవారం తెలిపారు. శనివారం ఉదయం 11.00 గంటలకు మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో జరిగే సమావేశానికి మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అధ్యక్షతన వహిస్తారని చెప్పారు. సమావేశంలో కౌన్సిలర్‌లు, కో-ఆప్షన్ సభ్యులు, ఎక్స్ ఆఫీషియో సభ్యులు పాల్గొనాలని కోరారు.


తెనాలి పండితుడికి ‘ఆగమ ద్యుమణి’ బిరుదు ప్రదానం



శ్రీమాన్ దీవి లక్ష్మీ నరసింహాచార్యులుకు సత్కారం

తెనాలి: పట్టణ రామలింగేశ్వరపేటకు చెందిన ప్రముఖ ఆగమశాస్త్ర పండితుడు, ఆధ్యాత్మిక ప్రచారకర్త, తెలుగు, సంస్కృతం, ఇంగ్లిష్, హిందీ, కన్నడ భాషల పండితుడు శ్రీమాన్ దీవి లక్ష్మీ నరసింహాచార్యులుకు తిరుపతిలోని రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠం ‘ఆగమ ద్యుమణి’ బిరుదును ప్రదానం చేసింది. తిరుపతిలో మంగళవారం రాత్రి జరిగిన వార్షికోత్సవ సభలో ఆయనకు బిరుదును ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. ప్రొఫెసర్ డాక్టర్ శ్రీమాన్ వేదాంతం విష్ణుభట్టాచార్యులు, ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్ ఎల్.ఎస్. రాఘవేంద్ర, విద్యాపీఠం డీన్ ప్రొఫెసర్ రజనీకాంత్ శుక్ల, రిజిస్ట్రార్ కేవీ నారాయణరావు, వైస్‌చాన్సలర్ గొల్లపల్లి శ్రీరామకృష్ణమూర్తి, ప్రొఫెసర్ సి.రంగనాధన్, ప్రొఫెసర్ ఎస్.దక్షిణామూర్తి, కో-ఆర్డినేటర్ డాక్టర్ సీహెచ్ నాగరాజు, అడిషనల్ కో-ఆర్డినేటర్ ఉదయన్ హెగ్డే తదితరులు ఆచార్యులను సత్కరించిన వారిలో ఉన్నారు. లక్ష్మీనరసింహాచార్యులు పాండిత్య గరిమను, ఆయన సమాజానికి అందిస్తున్న ఆధ్యాత్మిక సేవను వక్తలు ప్రశంసించారు. శ్రీవైఖానస సేవా సంఘం, శ్రీవిఖనస శ్రీనివాసట్రస్ట్, యువ వైఖానస అసోసియేట్స్, తెనాలి రాష్ట్ర అర్చక సేవా సంఘం, రాష్ట్ర అర్చక సమాఖ్య, వైదిక్ బ్రాహ్మణ సేవా సమాఖ్య, వేమూరు మండల ఆర్యవైశ్య సంఘం, కొలకలూరు శ్రీ చెన్నకేశవ రాజ్యలక్ష్మి ఆలయ అభివృద్ధి ట్రస్ట్, తెనాలి బ్రాహ్మణ పరిషత్, కేఎల్ఎన్ సంస్కృత కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం, బ్రాహ్మణ సేవా సమితి ప్రతినిధులు బంధుమిత్రులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం



మాట్లాడుతున్న మండల వ్యవసాయాధికారి లోకేశ్వరి

అమర్తలూరు(వేమూరు): మినుము, పెసర కొనుగోలు కేంద్రాలు మార్క్‌ఫెడ్ ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని మండల వ్యవసాయాధికారి లోకేశ్వరి తెలిపారు. అమర్తలూరు మండలంలోని తురిమిళ్ల, ఇంటూరు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో మినుము, పెసర పంటల నూర్పిడి 80 శాతం వరకు పూర్తి చేశారన్నారు. కొనుగోలు కేంద్రాలు ద్వారా పెసలు, మినుము కొనుగోలు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. మినుము, పెసర సాగు చేసిన రైతులు తమ పంటలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

